వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF
VANDE BHARATH
శనివారం, సెప్టెంబర్ 05, 2026





# కాంగ్రెస్ 420 హామీలు ఏమయ్యాయి..?

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు ఏమయ్యాయని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు దాటినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విధానాలపై అధికారులకు గ్రీవెన్స్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు.

100 రోజుల్లో అమలు చేస్తామన్నారు..
వెయ్యి రోజులు దాటినా హామీల అమలేది?
420 హామీలు.. 13 డిక్లరేషన్లు.. 6 గ్యారంటీలు
అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్
కలెక్టర్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆందోళన..
ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గ్రీవెన్స్‌లో వినతిపత్రం

ములుగు, వాయిస్ ఆఫ్ వందే భారత్ -





### • రైతులను ఆదుకోవాలి

రైతులకు రైతు భరోసాతో పాటు ఎరువులు, పంట బోనస్ అందించాలని, 24 గంటల ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### • సమస్యలు పరిష్కరించాలి

నిరుద్యోగులకు భృతి అందించడంతో పాటు జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రూ.4 వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. 420 హామీల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు.

### • ప్రజా సమస్యలను గాలికొదిలేశారు..

తెలంగాణలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఒంటెద్దు పోకడ కొనసాగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### • భారీగా తరలి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాని కొమ్ము రమేష్‌రెడ్డి, పోరిక గోవింద్ నాయక్, బైకాని సునీత ఓదెలు (కౌన్సిలర్), సాగర్, కొగిల లక్ష్మి, మల్క రమేష్, ఆకుతోట చంద్రమౌళి, గొనెల భవాని, గడ్డం భాస్కర్, జి. రఘు, డి. శ్రీనివాస్, రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, చెన్నా విజయ్, లింగాల రమణారెడ్డి, భూక్యా మురళి, కె. మహేందర్, భూక్యా తిరుపతమ్మ, ఏనగందుల వెంకటేష్, కొల్లా వెంకన్న, వలి బాబా, రాజు, అవుండ్ల కుమార్, బొంగు సారంగపాణి, కొగిల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్యూర్

ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును విస్మరించిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.



వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
సోమవారం, సెప్టెంబర్ 07, 2026

# రామప్ప కళాశాల చైర్మన్ ఐలి కర్ణాకర్‌కు 'భారత్ గురు రత్న' అవార్డు

- రవీంద్రభారతిలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
- హాజరైన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి




**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వరంగల్‌కు చెందిన రామప్ప జూనియర్ అండ్ డిఫెన్స్ కళాశాలల చైర్మన్ శ్రీ ఐలి కర్ణాకర్ ప్రతిష్ఠాత్మక 'భారత్ గురు రత్న' అవార్డు అందుకున్నారు. గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ఈ ఘన సత్కారం పొందారు. తెలంగాణ రాష్ట్ర లేబర్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ మైన్స్ & జియాలజీ శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ పట్నం కమలా మనోహర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జూనియర్ విద్యతో పాటు విద్యార్థులను డిఫెన్స్, ఎన్డీఏ, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా వినూత్న విద్యా విధానాలను అమలు చేస్తున్నందుకు గాను కర్ణాకర్‌ను ఈ అవార్డు వరించింది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు దేశభక్తిని పెంపొందించడంలో ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందించారు. అవార్డు స్వీకరణ అనంతరం ఐలి కర్ణాకర్ మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తన ఒక్కరిది




కాదని, తనతో పాటు పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమిష్టి కృషేనని స్పష్టం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును తన కళాశాలల్లోని ప్రతి ఉపాధ్యాయుడికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కర్ణాకర్‌ను అభినందించారు.

# ఘనంగా ఇనగాల వెంకటరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఘనంగా రక్తదాన శిబిరం**

**పాల్గొన్న డీసీసీ సెక్రటరీ విష్ణుదాసు వంశీధర్ రావు**





**హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హన్మకొండ డీసీసీ సెక్రటరీ, ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ కమిటీ మెంబర్ విష్ణుదాసు వంశీధర్ రావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సతీమణి ఇనగాల అవంతి రెడ్డితో కలిసి 'ఇనగాల చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వంశీధర్ రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పోలేంపల్లి బుచ్చి రెడ్డి, రాయపురం సాంబయ్య, డివిజన్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, అలాగే పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెపాల్గొని ఇనగాల వెంకటరామ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

# విద్యారంగాన్ని విస్మరిస్తే ఊరుకోం

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** సీఎం రేవంత్ రెడ్డి విధానాల వల్ల రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొండలో చేపట్టిన 'ఫీజు పోరు యాత్ర' ఉద్రిక్తంగా సాగింది. హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది విద్యార్థులతో కలిసి ఆమె భారీ ర్యాలీ నిర్వహించారు. నడిఎండలో సాగిన ఈ యాత్రతో ఓరుగల్లు నగరం దద్దరిల్లింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్‌లో, కలెక్టరేట్ ఎదుట కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం రూ. 13 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. మొన్న ఇంటర్మీడియట్ రద్దు అంటున్న సీఎం, నేడు పాలిటెక్నిక్ విద్యను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు రాక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, పేద విద్యార్థులు, ముఖ్యంగా ఆడబిడ్డలు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో శాసనమండలిలో తాను ప్రశ్నించినప్పుడు నెలనెలా బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ హామీని విస్మరించారని విమర్శించారు. భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్న కవితను పోలీసులు గేటు వద్ద అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో ఆమె విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. సుమారు అరగంటపాటు నిరసన తెలిపిన అనంతరం పోలీసులు అనుమతించడంతో.. కలెక్టర్ చాహత్



బాజ్‌పాయ్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫీజు బకాయిల వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బణలను కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్.. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ భూనిర్వాసితులైన అయోధ్యపురం రైతులను కవిత పరామర్శించారు. గతంలో భూసేకరణ సమయంలో పరిహారంలో దేవాదాయ శాఖ పేరుతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని లాతూర్ కోచ్ ఫ్యాక్టరీ మాదిరిగానే స్థానిక భూ నిర్వాసితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా చూడాలని, న్యాయమైన పరిహారం అందేలా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు లేఖ రాస్తానని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో భాగంగా తరాలపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించి, పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో అన్ని డివిజన్ల నుంచి తమ పార్టీ పోటీ చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# 2,000 మందికి ఘనంగా సామూహిక శ్రీమంతాలు

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఉదారత**



**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** పోషకాహార వారోత్సవంలో భాగంగా నవయువ నిర్మాణ్ సంస్థ మరియు కాంగ్రెస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ మహమ్మద్ ఫంక్షన్ హాల్‌లో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు సుమారు 2,000 మంది గర్భిణీ మహిళలు, చిన్నారులు హాజరై సందడి చేశారు. కాబోయే తల్లుల ఆరోగ్యం, ఆనందం కోసం పుట్టింటి కానుకగా చీర–సారెతో పాటు పసుపు, కుంకుమ అందజేసి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సామూహికంగా శ్రీమంతం జరిపించారు. పేద కుటుంబాల మహిళలకు అన్నలా అండగా నిలుస్తూ ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఇదే వేదికపై గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సంయుక్తంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి ఆశీస్సులు అందించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, అజారుద్దీన్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గద్వాల విజయలక్ష్మి, మైనార్టీ నాయకులు ఫాహీం ఖురేషి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ మధుయాష్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, చిత్తం పర్ణిక రెడ్డి, యశస్విని రెడ్డి, టీజీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ సామ రామ్మోహన్ రెడ్డి, గద్దర్ వెన్నెల, కాల్వ సుజాత, కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, దీపక్ జాన్, సరిత తిరుపతయ్య తదితర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రూ. 37.81 కోట్లు మంజూరు

- జగ్గారెడ్డి చొరవతో దశాబ్దాల సమస్యకు మోక్షం

**సదాశివపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి ప్రారంభమయ్యే నిజాం కాలం నాటి చారిత్రక 'గంగ కత్వ కాలువ' ఆధునీకరణకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ కాలువ ఆధునీకరణ కోసం రూ. 37.81 కోట్లు మంజూరు చేస్తూ సోమవారం నీటిపారుదల శాఖ ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. నిధుల మంజూరుకి కృషి చేసిన జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల.. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాం కాలంలో నిర్మించిన ఈ కాలువ దశాబ్దాలుగా ఎటువంటి మరమ్మతులకు నోచుకోలేదు. రైతులు, స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు మూడు నెలల క్రితం నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జగ్గారెడ్డి.. వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. దీంతో అధికారులు సమర్పించిన అంచనాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.



ఈ పనుల ద్వారా సుమారు 3,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. దాశివపేట మండలం సూరారం నుంచి మాచిరెడ్డిపల్లి వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర ఈ కాలువ విస్తరించి ఉంది. ఈ కాలువ కింద 33 చెరువుల నుంచి ఫీడర్ ఛానల్స్ ఉన్నాయి. ఆధునీకరణలో భాగంగా కాలువకు లైనింగ్ పనులు, అవసరమైన చోట కొత్త బ్రిడ్జిల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తులు అలాగే కాలువ పొడవునా తూముల రిపేర్లు పూర్తి చేయనున్నారు.